ఇన్‌చార్జి డీఐఈవోగా శ్రీధర్ సుమన్

గిర్మాజీపేట, ఆగస్టు 6 : ఇన్‌చార్జి డీఐఈవోగా జీ శ్రీధర్‌సుమన్‌ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఖానాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. జిల్లాలో డీఐఈవోగా విధులు నిర్వహిస్తున్న కాక మాధవరావు సంగెం కళాశాల ప్రిన్సిపాల్‌గా వెళ్లినట్లు సమాచారం.

జిల్లాలో 20.6 మి.మీ. వర్షపాతం

ఖిలావరంగల్, ఆగస్టు 6: వరంగల్ జిల్లాలో సగటున 20.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. గీసుగొండలో 16.2 మిల్లీమీటర్లు, దుగ్గొండిలో 21.6, నల్లబెల్లిలో 32.4, నర్సంపేటలో 25.6, ఖానాపూర్‌లో 25.6, చెన్నారావుపేటలో 19.6, సంగెంలో 28.0, నెక్కొండలో 33.2, వరంగల్‌లో 33.4, ఖిలావరంగల్‌లో 5.2, పర్వతగిరిలో 7.2, రాయపర్తిలో 6.2, వర్ధన్నపేటలో 12.6 మి.మీ వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

వంచనగిరిలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

■ ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ■ పీహెచ్‌సీ, పాఠశాలల తనిఖీ

గీసుగొండ/దుగ్గొండి, ఆగస్టు 6 : అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పౌష్టికాహారం అందించి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంట ప్రభుత్వ పాఠశాల, రేషన్ షాపు, మండలంలోని వంచనగిరి కస్తూర్బా పాఠశాల, గీసుగొండలోని అంగన్‌వాడీ కేంద్రం, పీహెచ్‌సీతో పాటు దుగ్గొండి మండలం గిర్నిబావి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ బాగాలేకపోతే ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం కస్తూర్బా పాఠశాలలో మొక్కలు నాటి, నీళ్లు పోశారు. కార్యక్రమంలో డీఆర్డీవో కౌసల్య, ఫుడ్ కమిషన్ కమిటీ సభ్యులు ఆనంద్, జ్యోతి, భారతి, శారద, డీఈవో వాసంతి, ఆర్‌సీవో వై మెహన్‌రెడ్డి, డీఎస్‌వో శివప్రసాద్, డీఎం సంధ్యారాణి, డీటీసీఎస్‌లు కిరణ్, సంధ్య, ఎంపీడీవో కమలాకర్, ఎంఈవో సత్యనారాయణ, ప్రిన్సిపాల్ మల్లయ్య, ఎస్‌వో హిమబిందు పాల్గొన్నారు.

మత్తడికి చేరువలో పాకాల

28.10 అడుగులకు చేరిన చెరువు నీటిమట్టం ■ హెచ్చరిక ఫ్లెక్సీల ఏర్పాటు

ఖానాపురం, ఆగస్టు 6 : వర్షాలకు మండలంలోని పాకాల సరస్సు నీటిమట్టం మత్తడికి చేరువగా వచ్చింది. సరస్సు నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 28.10 అడుగులకు చేరింది. పాకాల పూర్తిస్థాయి నీటిమట్టం 30.2 అడుగులు కాగా, ఎగువ ప్రాంత నుంచి వరదలు వస్తుండడంతో బుధవారానికి మత్తడి పోసే అవకాశం ఉంది. పాకాల జలకళను సంతరించుకోవడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పాకాల మత్తడి పోస్తే వానకాలంతో పాటు యాసంగికి ఎలాంటి ఢోకా ఉండదు. పాకాల మత్తడికి చేరువగా రావడంతో పర్యాటకులు పాకాల అందాలను వీక్షించడానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. దీంతో ఎస్సై రఘుపతి ఆదేశాల మేరకు పోలీసులు, అటవీశాఖ సిబ్బంది మంగళవారం హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పాకాల మత్తడి వద్ద నీటిలోకి దిగరాదని, సరస్సులో మొసళ్లు ఉన్నాయని తెలియజేస్తూ మత్తడి ప్రదేశంలో ఫ్లెక్సీలను పెట్టారు. కార్యక్రమంతో కానిస్టేబుల్ వీరస్వామి, సీతారామరాజు, హోంగార్డు ఎర్రయ్య, అటవీ సిబ్బంది విజయ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that Mr. Kalakotla Mohan, S/o. Mr. Kalakotla Komaraiah is proposing to mortgage the below mentioned property in favor of my client RBL Bank Ltd., having one of its office at Ameerpet, Hyderabad. This notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. Thereafter, no claims are entertained.

SCHEDULE OF PROPERTY

All that the House with open place bearing No. 40-6-89 (New), H.No.6-58/1 (G.P.Number), admeasuring 811.57 Sq.yards or 658.55 Sq.meters, situated at Mamnoor Village, beside IPC Church, Khila (Fort) - Warangal Mandal (previously Hanamkonda Mandal), Warangal Urban District within the limits of Greater Warangal Municipal Corporation, Telangana and bounded by:- North: 20' Wide Road, South: Open Land of Kalakotla Komaraiah, East: 8' Wide Road, West: Open Land of Enumula Kumara Swamy.

Sd/- **K. RAJA GOPAL REDDY**
& Associate Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park, Hyderaguda, Hyderabad-29,
040-23210728, 9866313940.

PUBLIC NOTICE

On request of my client Venumuddala Sanjeeva Reddy, S/o. Ram Reddy, R/o. H.No. 2-10-288 to 291/E/504, GMR Brindavanam, Waddepalle, Hanamkonda it is hereby informed to the general public that my client has lost the document No's 2541/1996 registered at S.R.O. Warangal in respect of All the House property bearing No. 3-10-229 admeasuring 355.00 Sq.Yards or 296.81 Sq.Mtrs situated at Reddy Colony, Hanamkonda, while my client went to Kotak Mahindra Bank, Warangal and he lost his original registered sale deed vide document No.2541/1996 at J.P.N Road. If anybody finds the original documents, they may handover the same to below mentioned address. If anybody misuses the aforesaid original document, the same shall be void and shall be liable to be prosecuted as per law.

Sd/- **P. ARAVIND** B.Sc., L.L.B,
Advocate,
H.No: 8-11-180, P.N.B Lane, J.P.N Road,
Warangal – 506002 Cell: 98491 52264

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **YELA SATYA RANI** (Before marriage), shall hence forth be changed as **BATTULA PADMA SREE** W/o **BATTULA BHASKAR** (After marriage) H.No.10-12-12, Girmajipet, Warangal (Mdl) & Dist.T.S 506002. for all future purpose.
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

CHANGE OF NAME

★I, **SARALA CHOUDAVARAPU** (Old Name), R/o H.No. 1-7-1545, Flat No. 305, Road No.7, Advocates Colony, Hanamkonda - 506001. Have changed my Name as **MUNUKUNTLA SARALA W/o CHOUDAVARAPU LINGA MURTHY.**
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జయశంకర్ సార్ చిరస్మరణీయులు

■ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
■ ఘనంగా జయంతి వేడుకలు
■ నివాళులర్పించిన నేతలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 6 : తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఆచార్య జయశంకర్ చిరస్మరణీయులని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీకాంత్, రమేశ్, చంద్రశేఖర్, మంజుల పాల్గొన్నారు. నర్సంపేటలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి నిర్వహించారు. నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, బండి రమేశ్, మండల శ్రీనివాస్, రాయిడి దుశ్యంత్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కమిషనర్ రాజేశ్ ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు నాగరాజు, రజిని, శ్రీనివాస్ పాల్గొన్నారు. వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూనె భిక్షపతి పాల్గొన్నారు. అలాగే, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.

వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానలో సూపరింటెండెంట్ చాంబర్ ఎదుట ఆర్‌ఎంవోలు అంబి శ్రీనివాస్, డాక్టర్ సదియా సుల్తానా, డాక్టర్ నల్లగొండ సందీప్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పైడిపల్లిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఏడీఆర్ రావుల ఉమారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, పైడిపల్లిలో జయశంకర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ వర్ధన్నపేట డివిజన్ల ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల రాజు పూలమాల వేశారు. చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీవాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏపీవో అరుణ, ఉద్యోగులు పాల్గొన్నారు. నెక్కొండలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో జయశంకర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు నివాళులర్పించారు. నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మండల అధ్యక్షుడు సంగాని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేశ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, నాయకులు తాటిపెల్లి శివకుమార్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొనిజేటి భిక్షపతి, మాదాసు రవి, గుంటుక సోమయ్య, తోట సాంబయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, పాడిశెట్టి సత్యం, కారింగుల సురేశ్, దొనికెన సారంగపాణి తదితరులు పాల్గొన్నారు. నల్లబెల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో నాయకులు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, నాయకులు కోటిలింగాచారి, శ్రీనివాస్‌గుప్త, శివాజీ, పవన్, శ్రీధర్, గుమ్మడి వేణు, చింతపట్ల సురేశ్‌రావు, రాజారాం, తిరుపతినాయక్, వెంకన్న నాయక్, రత్నాకర్‌రావు, అమరేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రకార్‌రావు, సారయ్య, నరహరి, క్యాతం శ్రీనివాస్, గుమ్మడి వేణు, రవీందర్‌రెడ్డి, ఇట్టె కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఖానాపురంలో ఎంపీవో సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వరరెడ్డి, గుణశ్రీ, ముడుసు రమేశ్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు. దుగ్గొండి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల అరుంధతి, సీనియర్ అసిస్టెంట్ రేణుకాదేవి పాల్గొన్నారు. గీసుగొండలో మాజీ సర్పంచ్ దౌడు బాబు ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. రాయపర్తిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సారు చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా జయంతి నిర్వహించారు. నాయకులు ఆకుల సురేందర్‌రావు, జినుగు అనిమిరెడ్డి, రంగుకుమార్, గారె నర్సయ్య, పూస మధు, చందు రామ్ యాదవ్, తౌడిశెట్టి రామారావు, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డీటీ గంకిడి శ్రీనివాస్‌రెడ్డి, గిర్దావర్ కొయ్యాడ చంద్రమోహన్, ఎంపీడీవో కిషన్‌నాయక్, ఎంపీవో కూచన ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ : కలెక్టరేట్‌లో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్ చౌరస్తా : ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంజీఎం వైద్యాధికారులు

జోరుగా 'స్వచ్ఛదనం-పచ్చదనం'

■ ఊరూరా మొక్కలు నాటిన అధికారులు
■ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన
■ పాల్గొన్న అధికారులు, నాయకులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 6 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా జోరుగా కొనసాగుతోంది. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద పాల్గొని మొక్కలు నాటారు. అలాగే, గ్రామంతో పాటు పాఠశాలలో పరిశుభ్రతపై సమీక్షించారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటి, సంరక్షించాలని సూచించారు. మంగళవారం జిల్లాలోని అన్ని గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేయించినట్లు తెలిపారు. కాగా, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ ఆధ్వర్యంలో తాగు నీరు, వర్షపు నీరు సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటుగా ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ జోనా, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే, సంగెం మండలం రాంచంద్రాపురంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. గవిచర్ల- రాంచంద్రాపురం రహదారిలో నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఎంపీవో కొమురయ్య, వైద్యాధికారి క్రాంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, ఎంఆర్ఐ రేణుక, ఆర్‌డబ్ల్యూస్ రాజు, పంచాయతీ కార్యదర్శి సునీత, ఎఫ్ఏ లావణ్య, ఏఎన్ఎం వెంకటరమణ పాల్గొన్నారు. రాయపర్తి మండలంలోని కొత్తూరుతోపాటు పర్వతగిరి మండల కేంద్రంలో జడ్పీ సీఈవో, ఇన్‌చార్జి డీపీవో రాంరెడ్డి మొక్కలు నాటారు. కొత్తూరులోని పాఠశాలలు, పర్వతగిరిలోని పోలకమ్మ చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు గుగులోతు కిషన్‌నాయక్, శంకర్, ప్రత్యేకాధికారి సంజీవరెడ్డి, ఎంపీవోలు కూచన ప్రకాశ్, శ్రీనివాస్, ఎంఈవో నోముల రంగయ్య పాల్గొన్నారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో ఎంపీడీవో శ్రీవాణి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎంపీవో శ్రీధర్ రాజు ధర్మతండాలోని తాగు నీటి బావిలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గూడ అరుణ్‌కుమార్‌తో కలిసి నెక్కొండ సీఐ చంద్రమోహన్ మొక్కలు నాటారు. అలాగే, నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో చెత్తా చెదారం తొలగించి, పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలను నాటారు. గ్రేటర్ 37వ డివిజన్ మైనార్టీకాలనీలో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో ప్రజలకు మంచి నీటిపై అవగాహన కల్పించారు. అలాగే, పడమర కోటలోని అగడ్త చెరువు వద్ద పిచ్చి మొక్కలను 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో తొలగించి, నీటి పరీక్షలు నిర్వహించారు. 33వ డివిజన్‌లో కార్పొరేటర్ అరుణ, 28వ డివిజన్ ఎస్సీకాలనీలో కార్పొరేటర్ కల్పన నీటి శుభ్రతపై అవగాహన కల్పించారు. 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ, పోచమ్మమైదాన్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. లోతుకుంటలో ఇంటింటికీ తిరుగుతూ నీటి క్లోరినేషన్ స్థాయిని పరిశీలించారు.

సంగెం : రాంచంద్రాపురంలో మొక్క నాటి నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

'స్వచ్ఛదనం- పచ్చదనం' ఆచరణలో శూన్యం

గిర్మాజీపేట, ఆగస్టు 6 : ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ఆచరణలో శూన్యమని హంటర్‌రోడ్‌లోని సంతోషిమాతగుడి పక్క తొలగించకుండా ఉన్న చెట్టుకొమ్మలు, రోడ్డుపై నిల్వ ఉన్న నీటిని చూస్తేనే అర్థమవుతుందని స్థానికులు నిట్టూరుస్తున్నారు. పరిశుభ్రతను బల్దియా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గుడి పక్కన విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను విద్యుత్ సిబ్బంది కొట్టి అక్కడే వేశారు. అప్పటి నుంచి వాటిని ఎవరూ తొలగించడం లేదు. విషయాన్ని మున్సిపల్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. భక్తులు దీని వల్ల ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్టుకొమ్మలను తొలగించి, రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

గిర్మాజీపేటలో రోడ్డుపై నిల్వ ఉన్న నీరు, పక్కనే పేరుకుపోయిన చెత్త

పిల్లలతో మహిళ అదృశ్యం

చెన్నారావుపేట, ఆగస్టు 6 : ఇద్దరు పిల్లలతో మహిళ అదృశ్యమైన ఘటన మండలంలోని జల్లిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జల్లి గ్రామానికి చెందిన కొర్ర సునీత(32) తన భర్త మద్యం తాగి రోజూ కొడుతున్నాడని తన ఇద్దరు పిల్లలు బిందు, కిరణ్‌ను తీసుకొని గత నెల 31న ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఇప్పటి వరకు ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. సునీత అన్న వీరస్వామి ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

చందనకు అభినేత్రి అవార్డు

కాశీబుగ్గ, ఆగస్టు 6 : నగరంలోని లేబర్‌కాలనీకి చెందిన కూచిపూడి నృత్య కారిణి కూమారి అప్పం చందనకు అభినేత్రి అవార్డు అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన భారతీయ శాస్త్రీయ నృత్యోత్సవం 2024లో చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చందనను పలువురు అభినందించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నర్సంపేట రూరల్, ఆగస్టు 6 : మండలంలోని భాంజీపేట అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ జీ మరియా మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని, పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు విధిగా తాగించాలన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సు మౌనిక, ఆశవర్కర్లు రాణి, సౌజన్య, హెల్పర్ లింగమ్మ పాల్గొన్నారు.

ఆయుర్వేద హాస్పిటల్‌లో..

వరంగల్ చౌరస్తా : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అనంతలక్ష్మి ఆయుర్వేద వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ శిరీష పాల్గొని మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

■ సాగని మత్తడి రోడ్డు పనులు
■ ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
■ పట్టించుకోని అధికారులు

రోడ్డా.. ఎస్సారెస్పీ కాల్వ ?

సంగెం, ఆగస్టు 6 : రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు ఎల్లూర్ చెరువు మత్తడి రోడ్డు నీట మునిగింది. మత్తడి రోడ్డు మరమ్మతు కోసం రెండు నెలల క్రితం తవ్వేశారు. అందులో కాస్త కంకర పోసి చేతులు దులుపుకున్నారు. దీంతో వర్షాలకు రోడ్డులో నీరు చేరి ఎస్సారెస్పీ కాల్వలా మారింది. కాంట్రాక్టర్ అలసత్వం, అధికారుల పర్యవేక్షణ లోపంతో మత్తడి రోడ్డుపై నీరు నిలిచింది. సంగెం మండల కేంద్రానికి వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి కావడంతో వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందులుగా మారింది. వర్షాలకు చెరువు నిండితే రోడ్డు ఎప్పుడు పోస్తారని ఇరు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని, త్వరగా సీసీ రోడ్డు వేయించాలని కోరుతున్నారు.

ఘనంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

■ నర్సంపేటలో మెగా రక్తదాన శిబిరం
■ ఊరూరా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ

నర్సంపేట/నర్సంపేట రూరల్/ నెక్కొండ/ నల్లబెల్లి/ ఖానాపురం/దుగ్గొండి, ఆగస్టు 6: నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కుతుందని పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేటలోని సిటిజన్ ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించి, కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మహాలక్ష్మి వెంకటనర్సయ్య, వేములపల్లి ప్రకాశ్‌రావు, రాయిడి దుశ్యంత్‌రెడ్డి, గోనె యువరాజు, బండి రమేశ్, మండల శ్రీనివాస్, పాషా, చంద్రమౌళి, గంప రాజేశ్వర్‌గౌడ్, అప్పాల సుదర్శన్, ప్రభాకర్ రెడ్డి, రాయరాకుల సారంగం, కల్లెపెల్లి సురేశ్, ఎండీ ఇర్ఫాన్, పెండెం వెంకటేశ్వర్లు, కొల్లూరి లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, నాయిని వేణు, దొమ్మటి సంతోష్, పెరుమాండ్ల రవి, తడిగొప్పుల మల్లేశ్, బొల్లెపెల్లి కమల్‌కుమార్, పోత రాజుబాబు, నల్ల రవీందర్, వినయ్ పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని సర్వాపురంలో బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు వివిధ రకాల మొక్కలు నాటి, నీళ్లు పోశారు. పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ కేక్ కట్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, కొడారి రవన్న, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోటూరి రవి, కడారి కుమారస్వామి, నాయకులు అల్లి రవి, మంచిక రాజు, నర్సింగం పాల్గొన్నారు. నెక్కొండలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బీఆర్‌ఎస్ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, న్యాయవాది కొమ్ము రమేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్, మండల నాయకులు తాటిపెల్లి శివకుమార్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొనిజేటి భిక్షపతి, మాదాసు రవి, గుంటుక సోమయ్య, తోట సాంబయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, పాడిశెట్టి సత్యం పాల్గొన్నారు. నల్లబెల్లిలోని బస్టాండ్ ప్రాంగణంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇన్‌చార్జిలు గండె శ్రీనివాస్ గుప్త, హింగ్లి శివాజీ, బొట్ల పవన్, గండు శ్రీధర్, గుమ్మడి వేణు, మాజీ ప్రజాప్రతినిధులు ఎన్ రాజారాం, చింతపట్ల సురేశ్‌రావు, లావుడ్యా తిరుపతి, లూనావత్ వెంకన్న, అమరేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మోహన్‌రావు, రత్నాకర్ రావు, సారయ్యనాయక్, క్యాతం శ్రీనివాస్, తిప్పని రవి, నరహరి పాల్గొన్నారు. ఖానాపురంలో బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరె సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో బూస అశోక్, కోరె రాము, పెంచాల శుభోదయం పాల్గొన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావిలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు ఆకుల శ్రీనివాస్, కాట్ల కోమల భద్రయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, రంగారావు, వంగేటి అశోక్ పాల్గొన్నారు.

నర్సంపేట : రక్తదాన శిబిరంలో బీఆర్‌ఎస్ నాయకులు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నర్సంపేట రూరల్, ఆగస్టు 6: చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతన్నలు నేసిన చీరల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం చేనేత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండెం శివానంద్, శాయంపేట మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాశ్, ఐక్య వేదిక ఉపాధ్యక్షురాలు చిలువేరు రజినీ భారతి, కౌన్సిలర్ పెండెం లక్ష్మి, సీనియర్ ఉపాధ్యక్షుడు రాపోలు వెంకటేశ్వర్లు, కూచన రవీందర్, నారాయణ, శ్రీనివాస్, పెండెం రాజేశ్వరి, రాజేశ్, మంజుల, ఉమ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెచ్‌ఎంకు తీవ్రగాయాలు

కరీమాబాద్, ఆగస్టు 6: ఉర్సు గుట్ట బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరుపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం బయ్య విద్యాసాగర్ తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం విధులు ముగించుకొని ఉర్సుగుట్ట బైపాస్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి వెళ్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. దీంతో కిందపడిపోయిన అతడిపై నుంచి లారీ ముందు టైరు వెళ్లడంతో రెండు కాళ్లు ఛిద్రమైపోయాయి. స్థానికులు 108కు సమాచారం అందించి, క్షతగాత్రుడిని ఎంజీఎం దవాఖాన తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు అతడిని ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు మిల్స్‌కాలనీ పోలీసులు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పర్వతగిరి, ఆగస్టు 6: మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన హేమ సుభాషిణికి మంగళవారం రూ.48 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ప్రధాన కార్యదర్శి గుండా రాకేశ్, అన్నం మహేశ్ పాల్గొన్నారు.

లైసెన్స్ లేని వారిపై కేసు

సంగెం, ఆగస్టు 6 : అనుమతులు లేకుండా పురుగుల మందు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్ నరేశ్ తెలిపారు. మండలంలోని లోహిత గ్రామంలో వ్యవసాయశాఖాధికారితో కలిసి మంగళవారం తనిఖీలు నిర్వహించగా నాగినేని రామ్‌కిషన్‌రావు, దొమ్మాటి రవీందర్ లైసెన్స్‌లు లేకుండా పురుగు మందులు, యూరియా బస్తాలు విక్రయిస్తున్నారని తెలిపారు. ఏవో చాట్ల యాకయ్య ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి రూ.2.12లక్షల మందులు, 100 యూరియా బస్తాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే, గ్రామంలో ఆకుల సదయ్య కూడా ట్రేడ్ లైసెన్స్ లేకుండా మక్క జొన్న కొనుగోలు చేసి నిల్వ చేయగా 2350 బస్తాలు లభించినట్లు తెలిపారు. దీనిపై మార్కెటింగ్ శాఖకు నివేదికలు అందించామని, వారి నివేదిక అనంతరం చర్యలు ఉంటాయని ఎస్సై నరేశ్ తెలిపారు.

చింతల్‌లో గంజాయి పట్టివేత

ఖిలావరంగల్, ఆగస్టు 6 : గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య కథనం ప్రకారం. చింతల్ మైసమ్మ ఆలయం సమీపంలోని రైలు పట్టాలపై మహారాష్ట్రకు చెందిన కారు డ్రైవర్ సయ్యద్ ఇమ్రాన్‌బషీర్(42) అనుమానాస్పదంగా నడుచుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై శ్రీకాంత్ అతడిని ఆపి బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో 8 కిలోల గంజాయి లభించింది. గంజాయిని స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

35 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, ఆగస్టు 6 : మండలంలో మంగళవారం 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ముగ్దుంపురం గ్రామానికి చెందిన కొమ్ము శివ తన ఇంటి వెనకాల ఉన్న షెడ్డులో 75 బస్తాలలో 35 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వచేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కొమ్ము శివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

కోటలో గద్దర్ వర్ధంతి

ఖిలావరంగల్, ఆగస్టు 6 : కోటలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని ఐక్యవేదిక కన్వీనర్ సుద్దాల నాగరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి కార్పొరేటర్ బీ ఉమ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైదం రవి, దాసరి రమేశ్, సారంగపాణి, రవి, నవీన్, బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ జంక్షన్‌లో..

కాశీబుగ్గ : ప్రజాయుద్ధనౌక గద్దర్, ఉర్దూ పత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ వర్ధంతితో పాటు చుండూరు మృతవీరుల 33వ యాది సభను నర్సంపేటరోడ్డులోని తెలంగాణ జంక్షన్‌లో మంగళవారం రాత్రి నిర్వహించారు. సామాజిక ప్రజాకవుల కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర కన్వీనర్ గడ్డం శరత్ ఆధ్వర్యంలో గొర్రెకుంట క్రాస్ నుంచి తెలంగాణ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బుల్లెట్ వెంకన్న, వీ రమాదేవి, తొడుగు ప్రభాకర్, సుదమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో సీడీఎంఏ జేడీ తనిఖీ

నర్సంపేట, ఆగస్టు 6 : నర్సంపేట మున్సిపాలిటీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని సీడీఎంఏ జేడీ టీ కృష్ణకుమార్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. మున్సిపాలిటీలో చేపడుతున్న పనులను తెలుసుకున్నారు. కాగా, నర్సంపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ బదిలీపై వరంగల్ కార్పొరేషన్‌కు వెళ్లారు. అయితే, నర్సంపేట మున్సిపాలిటీ కేటాయించిన కమిషనర్ విధుల్లో చేరడానికి విముఖత చూపడంతో కమిషనర్ పోస్టు ఖాళీగా ఉంది. కొత్తగా వచ్చిన ఏఈ రాజేశ్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు చేయాల్సిన పనులను సీడీఎంఏ జేడీ వివరించారు. నాగరాజు, రజిని పాల్గొన్నారు.

ధనం మైసమ్మ గుడి ఎదుట నిరసన

ఖిలావరంగల్, ఆగస్టు 6 : శివనగర్‌లోని ధనం మైసమ్మ గుడి లోపలికి దళితులు ప్రవేశిస్తే మైల పడుతుందని నిషేధించిన ఆలయ ప్రధాన కార్యదర్శి నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం గుడి ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంఘీ ఏలేందర్ మాట్లాడుతూ నాగరాజుపై మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నాయకులు మంద నవీన్, ఠాకూర్ సునీత, సంధ్య, సుమలత, వీ నర్సింగ్, పోలెపాక రాము, నవం మహేందర్ పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన మహిళ అరెస్ట్

గిర్మాజీపేట, ఆగస్టు 6 : కులం పేరుతో దూషించిన మహిళను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. దేశాయిపేటలోని లక్ష్మీమెగాటౌన్‌షిప్‌కు చెందిన రామోజు అంజనీదేవి కాశీబుగ్గకు చెందిన దళిత మహిళలకు హౌసింగ్ లోన్, డబుల్‌బెడ్‌రూమ్ ఇప్పిస్తానని చెప్పి ప్రెస్‌మీట్‌కు తీసుకెళ్లింది. అక్కడ స్థానిక రాజకీయనాయకులకు వ్యతిరేకంగా మాట్లాడడంతో మహిళలు గ్రహించి వెళ్లిపోయారు. వారి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కాగా ఈ నెల 2న వారు అంజనీదేవి ఫ్లాట్ వద్దకి వెళ్లి నిలదీశారు. దీంతో దళిత మహిళలను ఆమె కులం పేరుతో దూషించింది. ఎలీషా అనే దళిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అంజనీదేవిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.